శంభో మహాదేవ

ఆదాయం : 11

వ్యయం: 14

# రాశిఫలాలు

గౌరవం: 05

అగౌరవం: 06

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**తులారాశి –** తులారాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. కఠినమైన బరువు బాధ్యతలను పరిష్కరించవలసిన భారం మీపై పడుతుంది. ఆర్థిక పరిస్థితి సాధారణంగా ఉంది. గురువు సప్తమ, అష్టమ స్థాన సంచారం, రాహువు ద్వితీయ జన్మరాశి సంచారం, కేతువు అష్టమ, సప్తమ స్థాన సంచారం, శని, జన్మరాశి, వ్యయరాశి సంచారం, సూర్యచంద్రగ్రహణాలు, గురుశుక్రమౌఢ్యములు ప్రధాన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. ప్రతిపనిలో గట్టిగా పోరాడి విజయం సాధించవలసి వస్తుంది. ప్రతి పనికి ఇబ్బందులు, ఆటంకాలు కలుగుతాయి. ఏదో విధంగా దైవానుగ్రహం వల్ల పనులు పూర్తి అవుతాయి. జన్మరాశిలో సంచరిస్తున్న శనిగ్రహ ప్రభావం వల్ల నిష్కారణమైన విభేదాలు, సామర్ధ్యానికి తగిన గుర్తింపు లభించకపోవడం మీకన్నా స్థాయి తక్కువ వాళ్ళు మీకంటే ఉన్నత స్థానంలా ఉండటం వంటి సంఘటనలు చోటు చేసుకుంటాయి. కొందరి విషయంలో పరీక్షలకు సంబంధించి రెండవ ప్రయత్నంలో విజయం సాధిస్తారు. అతి కష్టం మీద పోటీ పరీక్షలలో విజయం సాధించగలుగుతారు. ఇంటర్వ్యూలలో కూడా మీ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారు. ఉద్యోగం వస్తుంది గాని సంతృప్తి ఉండదు. స్థిరచరాస్తులకు సంబంధించిన వ్యవహారాలు ప్రధాన ప్రస్తావనాంశనీయమవుతాయి. కోర్టుపరంగా రావల్సిన తీర్పుల కోసం ఎక్కువ కాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. విద్యాసంబంధమైన విషయాలలో ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉన్నత విద్యను అభ్యసించగలుగుతారు. టీచర్స్ వల్ల ప్రొఫెసర్స్ వల్ల ఇబ్బందులు కలుగుతాయి. కులమతవర్గ ప్రాంతీయ విద్వేషాలు మీమీద ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా గానీ ప్రభావం చూపుతాయి. మిమ్మల్ని మీరు నిరూపించుకోవడానికి సామర్థ్యం పెంచుకోవడానికి ఎంతోకష్టపడవలసి వస్తుంది. లిఖిత పూర్వకంగా ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులకు వక్రభాష్యం చెప్పి మీ ప్రయోజనాలను కొంతమంది అధికారులు అడ్డుకుంటారు. కొన్ని సందర్భాలలో న్యాయస్థానాలను ఆశ్రయించవలసి వస్తుంది. వారసత్వంగా రావలసినటువంటి ఆస్తుల విషయంలో మీకు అన్యాయం జరుగుతుంది. బంధువర్గం మీకు జరిగిన అన్యాయం విషయంలో మీకు అనుకూలంగా స్పందించరు. లోకం తీరు ఇంతేలే అని సరిపెట్టుకుంటారు. శారీరక సౌందర్య పోషణకు ప్రాధాన్యతనిస్తారు. స్త్రీల వల్ల కొన్ని ప్రయోజనాలు పొందుతారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో మానవీయ కోణంలో సహాయం చేస్తున్న ఒక స్త్రీ విషయంలో అసభ్యకరమైన ప్రచారం మీ మీద కొనసాగుతుంది. స్నేహానికి అర్థం తెలుసుకోలేని మూర్ఖులు ఇలాంటి ప్రచారం చేస్తున్నారని మనోవేదన చెందుతారు. స్త్రీ పురుషుల మధ్య ఉన్న స్నేహాన్ని వక్రించే ఈ సమాజం పట్ల విరక్తి కలుగుతుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ప్రింటింగ్, స్టేషనరీ, హోటల్, లోహపు వ్యాపారాలు లాభసాటిగానే నడుస్తాయి. వ్యాపారంలో లాభాలు వచ్చినా, మరెందులోనైనా లాభావచ్చినా ధనం ఏదో ఒక రూపేణ జారిపోతుంది. పొదుపు చేయడానికి విశ్వప్రయత్నం చేస్తారు. అందులో కొద్ది మేరకే విజయం సాధిస్తారు. కార్యాలయంలో గ్రూప్ తగాదాలు పరాకాష్టకు చేరుకుంటాయి. పని చేయకుండా మొండికేస్తున్న వాళ్ళ పని కూడా మీరే చేయవలసి వస్తుంది. మోకాళ్ళ నొప్పులు, ఎలర్జీ వ్యాధులు ఇబ్బంది

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

పెడతాయి. ఈరాశిలో జన్మించిన ఆయుర్వేద, హోమియోపతి వైద్యులకు కాలం చాలా అనుకూలంగా వుంది. అంతేగాక ఈ రాశిలో జన్మించిన వారు అయుర్వేద, హోమియోపతి వైద్యాన్ని ఆశ్రయించడం వల్ల ప్రయోజనాలు ఉంటాయి. లాయర్లకు, స్టాండింగ్ కౌన్సిల్, లీగల్ అడ్వయిజర్ పోస్టులు లాభిస్తాయి. పెద్దలు, వృద్ధులు అయిన వాళ్ళ సంతోషానికి మీ శక్తికి మించి ఖర్చుపెట్టి వాళ్ళని సంతృప్తి పరచాలని ప్రయత్నిస్తారు. పెద్దలు మీ ద్వారా అన్ని సహాయాలు, సంరక్షణ పొందుతారు అయితే ప్రేమ మాత్రం వేరే వాళ్ళ మీద ఉంటుంది. నా సంపాదన మంచిది కాదు. నా చేయిమంచిది కాదు, నాజాతకం మంచిది కాదు, అని మనోవేదన చెందుతారు. సర్వోన్నతన్యాయ పీఠాన్ని అధిరోహించిన ఆ భగవంతుడే మేలు చేస్తాడని, మేలు చేయాలని ప్రార్థిస్తారు. నరదృష్టికి విరుగుడుగా నాగసింధూరాన్ని ధరించండి. క్రీడా సంబంధమైన విషయాలలో కొంత మానసిక సంతృప్తి కలుగుతుంది. సంతానం క్రీడా సంబంధమైన విషయాలలో రాణిస్తారు. అది మానసిక సంతోషానికి కారణం అవుతుంది. ఉద్యోగానికి స్పోర్ట్స్ సర్టిఫికెట్స్ బాగా ఉపకరిస్తాయి. జలసంబంధమైన, వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. మీరు కొన్న స్థిరాస్తులకు విలువ పెరుగుతుంది. స్త్రీ సంతానం మంచి అభివృద్ధిలోకి వస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో విదేశీయాన వ్యవహారాలు లాభిస్తాయి. గ్రీన్‌కార్డు లభిస్తుంది. పి. హెచ్.డి కోర్సులు పూర్తి అవుతాయి. మంచి జరిగినప్పుడు పొంగిపోవడం, లేనప్పుడు కృంగిపోకుండా ధైర్యంగా కష్టసుఖాలు రెండింటినీ అహ్వానిస్తారు. పిల్లల భవిష్యత్తు విషయమై వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోవాలని నిశ్చయించుకుంటారు. కార్యాలయంలో సహోద్యోగుల మధ్య వివాదాలు తారాస్థాయికి చేరి కార్యాలయం ఉనికికే ముప్పు కలిగించేలా చేస్తాయి. మీరు చాకచక్యంగా వాటిని పరిష్కరించి ఓ దారిలో పెడతారు. మీ పరపతిని ఉపయోగించి ఉన్నతాధికారులు మీ శ్రమని, సామర్థ్యాన్ని గుర్తిస్తారు. అయితే కొన్ని సందర్భాలలో గుర్తించనట్లు నటిస్తారు. చెప్పుడు మాటలు విని నిర్ణయాలు తీసుకోవద్దు. స్వయంగా పరిశీలించి వాస్తవ విషయాల ప్రాతిపదికగా నిర్ణయాలు తీసుకోండి. మీపరపతిని ఉపయోగించి కొంతమందికి పార్ట్‌టైం ఉద్యోగాలు ఇప్పిస్తారు. సుగంధ ద్రవ్య వ్యాపారాలు, హోల్‌సేల్ వ్యాపారాలు, రీటైల్ మార్కెటింగ్ తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు, నీళ్ళకు సంబంధించిన వ్యాపారాలు , ఆటో మోబైల్స్, ట్రావెల్స్ వ్యాపారాలు లాభిస్తాయి. తాత్కాలికంగా చేస్తున్న ఉద్యోగము పర్మినెంట్ అవుతుంది. రైల్వే, బ్యాంక్ ఉద్యోగాలు లభిస్తాయి. ప్రేమ వివాహం విఫలం అవుతుంది. ఎవరి అండదండలు లభించవు. కాపురం ఎన్నాళ్ళు సాగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. కార్యాలయానికి సంబంధించి కొన్ని కొత్త బ్రాంచీలు ప్రారంభిస్తారు. ఒంట్లో ఓపిక ఉన్నప్పుడే, గుడ్‌విల్ ఉన్నప్పుడే సంపాదించుకోవాలని నిర్ణయించుకుంటారు. వృత్తి, ఉద్యోగాలలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. అంతంతమాత్రంగా వున్న మీ అభివృద్ధిని చూసి కొంతమంది అసూయపరులు, ఈర్ష్యపడతారు. నరదృష్టి అధికంగా ఉంది. నాగసింధూరం ధరించండి. జాయింట్ వ్యవహారాలలో వివాహ సంబంధాలలో ఒక అపరిచిత వ్యక్తి సహకరిస్తాడు. పిల్లల స్వతంత్ర నిర్ణయాలు ఇబ్బంది కలిగిస్తాయి. గత స్మృతులను గుర్తుకు తెప్పించే సంఘనటలు మీ మనోవేదనకు కారణం అవుతాయి. మీకు అందిన రహస్య సమాచారం ఉపయోగపడుతుంది. మీ పరిధిలో లేని పనులను చేసి పెట్టమని ఒత్తిడి పెరుగుతుంది. విధినిర్వహణలో ఇది మీకు జటిల సమస్యగా మారుతుంది. ఎ.సి.బి కోర్టుల నుంచి నిర్దోషిగా బయటపడతారు. పాత స్నేహితుల కూటమిలో కొంతమంది కొత్త వ్యక్తులను చేరుస్తారు. సమిష్టిగా నూతన వ్యవహారాలు నిర్వహించే విషయంలో స్పష్టమైన అవగాహనకు వస్తారు. ఏదిఏమైనా మీరు చేసే కృషి, శ్రమ మీకన్నా ఇతరులకు ఎక్కువగా మేలు చేకూరుస్తుంది. గతంలో సహాయం చేసిన వ్యక్తులను విమర్శించి మీ

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

వ్యక్తిత్వానికి మచ్చ తెచ్చుకోవద్దు. మిమ్మలను ఇబ్బందిపెట్టే ఉత్తుర్వులు సాంకేతిక కారణాల వల్ల అమలు కావు. క్రమశిక్షణ లేక ధిక్కారంతో అనవసరపు ఖర్చులు చేసే మీ వాళ్ళను అదుపులో పెట్టడంలో మీరు విఫలం అవుతారు. మంచి చెప్పి ఆత్మీయ కుటుంబ వర్గంతో సహా చాలా మందికి విరోధులవుతారు. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఉన్న సాన్నిహిత్యాన్ని మెల్లగా తగ్గించుకునే ప్రయత్నం చేస్తారు. ఉద్దేశ్యపూర్వకంగా ప్రశాంతతకు ప్రాధాన్యతనిస్తారు. ప్రతి విషయానికి ఆందోళన పడటం భయపడటం మానుకుంటారు. మహోన్నతమైన వ్యక్తులతో కలిసి సాధించుకున్న విజయాలను సామాన్యుల తోటే మీరు సాధిస్తారు. వివాహసంబంధమైన విషయాలకు సంబంధించి గ్రహగతులు అంత అనుకూలంగా లేవు. వివాహం జరుగుతుందా?లేదా? అన్న విషయం వ్యక్తిగత జాతకాన్ని పరిశీలించి చెప్పాలి. మీ ద్వారా సహాయం పొందిన వ్యక్తులు ఉన్నత స్థానాలు పొందుతారు. అయితే మీ వైపు తొంగి కూడా చూడరు. అయితే మీ సహాయం తీసుకోవడమే నామర్దాగా భావిస్తారు. మీరు కూడా పట్టించుకోనట్లు నటిస్తారు. ఎప్పుడు మిమ్మలను వ్యతిరేకించే వర్గం మీకు సన్నిహితం అవుతుంది. వృత్తి ఉద్యోగాల పట్ల సంవత్సర ద్వితీయార్ధంలో కొన్ని సంజాయిషీలు ఇచ్చుకోవలసిన స్థితి ఏర్పడుతుంది. అపనిందలకు దగ్గరగా గ్రహస్థితి నడుస్తుంది. చిత్రవిచిత్రమైన వ్యూహాలతో మీ ప్రతిష్ఠ దెబ్బతినకుండా జీవనశైలిని నడిపిస్తారు. సంవత్సర ద్వితీయార్ధంలో పట్టుబడి కొన్ని ఆలోచనలకు కార్యరూపం ఇస్తారు. ఉద్యోగ సంబంధమైన అవకాశాలు, విదేశీ సంబంధమైన అవకాశాలు మీరక్త సంబంధీకులకు వస్తాయి. ఇది మీ కుటుంబ ప్రతిష్ఠను పెంచుతుంది. కృషి వ్యర్థం కాదన్న సంగతి చాలా సందర్భాలలో ఋజువు అవుతుంది. మీరు ప్రస్తుతం అధిష్ఠించిన స్థానాన్ని ఆశించిన వాళ్ళు భంగపడుట మీకు ఆశ్చర్యం కలిగించదు. డాక్యుమెంట్స్ అప్లికేషన్స్, ఇంటర్వ్యూ కార్డులు మొదలైన విషయాలలో పొరపాటు పడిన అవకాశం ఉంది జాగ్రత్త వహించండి. మీ మీద అతిగా ఆధారపడిన వ్యక్తులను ఓ దారిలో పెట్టండి. స్త్రీలకు సంబంధించిన వివాదాలలోకి మీ పేరు లాగబడే అవకాశం ఉంది. సంవత్సర ద్వితీయార్ధంలో మీకు రావలసిన ప్రయోజనాలకు ఆటంకాలు ఏర్పడతాయి. పంతాలు, పట్టింపులకు పోకుండా చర్చలతో సమస్యలు పరిష్కరించుకోవడం మంచిది. మీ ప్రత్యర్థుల రాజకీయపలుకుబడి మీ విషయంలో అంతగా పని చేయదు. అయితే కక్కుర్తిపడే అధికారుల వల్ల చికాకులు వస్తాయి. వాతావరణంలో వచ్చిన మార్పులు ఆరోగ్యం మీద వృత్తి–ఉద్యోగాల మీద కొంత ప్రభావం చూపుతాయి. స్వంత విషయాలకు విచ్చలవిడిగా ఖర్చు పెడతారని మీ మీద వచ్చిన ఆరోపణలు అబద్ధాలు అని ఋజువు చేసుకోగలుగుతారు. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, మినహాయింపులు వస్తాయి. లీజులు, లైసెన్సులు అనుకూలిస్తాయి. బంధువుల అనారోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సి వస్తుంది. మీ సహచర వర్గంలో నిజమైన ప్రతిభాపాటవాలు ఉన్న వాళ్ళను గుర్తించలేకపోయాం అన్న బాధ కలుగుతుంది. ఈ విషయంలో మానసికంగా ఎంతో వ్యథ చెందుతారు. నిబంధనలకు నైతిక ధర్మానికి తిలోదకాలు ఇచ్చి మీ సాటి వాళ్ళు అధికంగా దరిదాపుగా మీతో సమానంగా ప్రయోజనాలు పొందుతారు. ఆలోచనలు పరిపరివిధాలుగా పోతాయి. నైతిక ధర్మం తగలబడిందా? (లేక) నైతిక ధర్మాన్ని నమ్ముకొని నేను నష్టపోయానా? అన్న వైరాగ్యం కలుగుతుంది. కుటుంబ విషయాలపై శ్రద్ధ పట్టు తగ్గుతున్నట్లుగా అనిపిస్తుంది. ఏది ఏమైనా కుటుంబ విషయాలు పురోగతిలో ఉండటం మీకు ఊరట కలిగిస్తుంది. కొన్ని బాధ్యతలు విస్మరించినందుకు వృత్తి, ఉద్యోగాలకు తాళికట్టినందుకు బాధపడతారు. మీవైపు దొర్లిన లోపాలను మీ కుటుంబ సభ్యులు భయపడకుండా సమర్థిస్తారు. మీ ఆశయ సాధనకు పరోక్షంగా సహకరిస్తారు. గ్యాస్ట్రిక్ ట్రబుల్స్ బాధించవచ్చు. జాగ్రత్త వహించండి. ఈరాశిలో జన్మించిన వారికి సంతానం కలుగుతుంది. గర్భస్థ శిశు సంరక్షణపట్ల జాగ్రత్త

Copyright © 2012 mulugu.com All Rights Reserved

వహించాలి. మధ్యవర్తి పంచనామాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ష్యూరిటీ సంతకాలు చేయవలసిన పరిస్థితులు కూడా అని వార్యం అవుతుంది. పెద్దల ఆశీస్సులు లభిస్తాయ. వాళ్ళకి ఎలాంటి లోటు లేకుండా జాగ్రత్త వహిస్తారు. ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు ఏర్పడిన మీ మనస్సు మార్చుకోరు. న్యాయపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి. ఏదిఏమయినప్పటికీ ఆత్మీయులతో సంబంధం బాంధవ్యాలు చట్టపరంగా శాశ్వతంగా విడిపోవాల్సిన పరిస్థితి గోచరిస్తుంది. పిల్లల ఆరోగ్యపట్ల జాగ్రత్త వహించాలి. పిల్లలు ఎంతగట్టిగా కోరిన ద్విచక్ర వాహనం కొనిపెట్టవద్దు. జ్యేష్ఠ సంతాన విషయంలో కొన్ని స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. ప్రేమ మీద మీకున్న వ్యతిరేక అభిప్రాయాన్ని దాచలేరు. కొద్దికాలంలోనే ఆ ఇబ్బందులను అధిగమిస్తారు. కొన్ని సందర్భాలలో తెగదెంపులు చేసుకుంటారు. ఉన్నత అశయాలు కలిగిన వ్యక్తులు ఉన్నత ఆశయాలు ఉండాలని గ్రహించండి. ఈ రాశివారు ఈ సంవత్సరము కాలభైరవ రూపు ధరించుట, ప్రతినెల ఏదైనా కనీసం ఒక శనివారం నాడు శనికి తైలాభికం చేయుట, గ్రహణ జాగ్రత్తలు పాటించట చెప్పదగిన సూచన. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి, నాగసింధూరం ధరించండి.

**తులారాశి స్త్రీలకు ప్రత్యేకం -** తులారాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. మిమ్ములను అభిమానించే వాళ్ళని, ప్రేమించి వాళ్ళను, సన్నిహితులను నిరాధారమైన కొన్ని మాటలు విని కష్టపెడతారు. ఎటువంటి పరిస్థితులలోను సన్నిహితులను దూరం చేసుకోకండి. విద్య, సాంస్కృతిక సంబంధమైన విషయాలు బాగుంటాయి. కళారంగంలో గుర్తింపు లభిస్తుంది. పోటీ పరీక్షలలో అతికష్టం మీద నెగ్గే అవకాశం ఉంది. ఉద్యోగం చేసే చోట వాతావరణం కలుషితం అవుతుంది. కుల,మత వర్గ ప్రాంతీయ రాగభావద్వేషాలు చోటు చేసుకుంటాయి. జీవితంలోకి ఆహ్వానిద్దాం అన్న ఒక వ్యక్తిని కొన్ని కారణాల వల్ల ఆహ్వానించలేరు. ప్రేమ, వివాహాలు విఫలం అవుతాయి. ప్రేమ వివాహం పట్ల ఊహించుకున్న ఆశల సౌధాలు కూలిపోతాయి. విద్య వ్యాపార రంగాల్లో బాగా రాణిస్తారు. కొత్తకొత్త రంగాలలో ఉన్న నైపుణ్యాన్ని తెలుసుకుంటారు. విదేశీయాన సంబంధిత విషయాలు లాభిస్తాయి. విదేశాలలో ఉద్యోగం చేయాలన్న కోరిక నెరవేరుతుంది. కొంతకాలం కుటుంబంలో ప్రశాంత వాతావరణం కరువవుతుంది. సూర్యచంద్రగ్రహణాలు సంభవించినప్పుడు జాగ్రత్త వహించండి. అవివాహితులైన వారికి వివాహ ప్రాప్తి, సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి సంభవం గైనిక్ ప్రాబ్లమ్స్‌ను అధిగమిస్తారు. గృహ ప్రవేశాది శుభకార్యాలు అనుకూలిస్తాయి. మధ్యలో నిలిచిపోయిన నిర్మాణ పనులను పట్టుదలతో పూర్తి చేస్తారు. బాల్యంలో సరదాగా నేర్చుకున్న పనులు, విజ్ఞాన సంబంధిత విషయాలు ఇప్పుడు మీకు ఉపయోగపడతాయి. చట్టపరమైన వివాదాలు, కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. సంతానం క్రమశిక్షణ తప్పడం కొద్దికాలం ఆందోళనకు కారణం అవుతుంది. మీమీద చాడీలు చెప్పే వాళ్ళు అధికం అవుతారు. ప్రారంభంలోనే వాటిని తుడిచి వేయండి కీళ్ళకు సంబంధించిన బాధలు ఇబ్బంది పెడతాయి. రావాల్సిన ధనం చేతికి అందుతుంది. మంచిపథకాలకు ఆధనాన్ని పెట్టుబడిగా పెడతారు. బహుమతులు లభిస్తాయి. జీవిత భాగస్వామితో విభేదాలు రావచ్చు సహోదర, సహోదరీ వర్గానికి సహాయం చేయవల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. సహాయం చేసి కూడా సహాయం చేయనట్లు మిన్నకుండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో వృత్తి-ఉద్యోగాల పరంగా రావాల్సిన లాభాలు, సౌకర్యాలు, ప్రమోషన్‌లు కొంతవరకు లభిస్తాయి. ఉద్యోగపరంగా వచ్చిన ఆరోపణలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. తండ్రివైపు

Copyright © 2012 mulugu.com All Rights Reserved

బంధువులు కష్టంలో అండగా నిలుస్తారు. రాజకీయ పదవి లభిస్తుంది. ఇతర భాషలలో ప్రావీణ్యత కొరకు షార్ట్‌టర్మ్ కోర్సులు పూర్తి చేస్తారు. మీరు భంగపడాలని ఆశించిన వారికి నిరాశే మిగులుతుంది. ప్రతిపనిలో ఆటంకాలు ఎదురైనా మనోబలం ఆత్మవిశ్వాసంతో పనులను సానుకూలం చేసుకోగలుగుతారు. జూలై–ఆగస్టు నెలలు చికాకు కలిగించే మాసాలు. స్థిరచరాస్తులు కొనుగోలు చేస్తారు. ఋణాలపై వడ్డీలు తగ్గించే ప్రయత్నం చేస్తారు. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమ, లక్ష్మీతామర వత్తులతో శ్రీ మహాలక్ష్మీదేవి పూజ చేయండి. కాలభైరవ రూపు మెడలో ధరించండి. అన్ని విధాలుగా మంచి ఫలితం ఉంటుంది.


# www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748


MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved